# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.


ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 14 అక్టోబర్ 2024

Digital Edition

## చంద్రబాబుపై ఆర్ఎస్ ఆగ్రహం



ప్రజా గొంతుక డెస్క్ ఏపీ సీఎం చంద్రబాబుపై బీఆర్ఎస్ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐపీఎస్ పీవీ సునీల్కుమార్పై క్రమశిక్షణ చర్యల పేరుతో ఏపీ ప్రభుత్వం దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. సునీల్కుమార్ ట్విట్టర్లో పెట్టిన పోస్టులో తప్పేముందని ప్రశ్నించారు.మీ విజ్ఞతకే వదిలేస్తున్నా అని అనడం సర్వీస్ రూల్స్ ఉల్లంఘన ఎట్ల అవుతుందని ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ ప్రశ్నించారు. ఒకసారి రాజ్యాంగంలోని ఆర్టికల్ 19ను మళ్లీ చదవాలని.. అప్పుడైనా విషయం అర్థమవుతుందేమోనని విమర్శించారు. ఇలాగే మీ దాడులు కొనసాగితే అఖిల భారత సర్వీసు అధికారులు ఎవరూ కూడా ప్రజలకు సేవ చేయడానికి ఆసక్తిని చూపించరని అన్నారు. అనుభవజ్ఞుడైన అడ్మినిస్ట్రేటర్ను అని చెప్పుకుంటూ ఇలా దౌర్జన్యాలను నిరంతరం కొనసాగిస్తున్నందుకు విచారంగా ఉందని ఏపీ సీఎం చంద్రబాబును ఉద్దేశించి విమర్శించారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలో 2021 మే 14తన తనను రాజద్రోహం కేసులో అరెస్టు చేసి చిత్రహింసలకు గురిచేశారని.. చంపేందుకు యత్నించారని ఇటీవల ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు ఇచ్చిన ఫిర్యాదును ఏపీ ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంది. ఈ కేసులో ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్తో పాటు మరికొందర్ని నిందితులుగా చేర్చి దర్యాప్తును ప్రారంభించింది. దీనిపై ఇటీవల పీవీ సునీల్ కుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'సుప్రీంకోర్టులో మూడేళ్లు నడిచి, సాక్షాత్తూ సుప్రీంకోర్టు తిరస్కరించిన కేసులో కొత్తగా ఎఫ్ఐఆర్ వేయడాన్ని ఏమనాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నా' అంటూ ఏపీ ప్రభుత్వ నిర్ణయంపై సునీల్కుమార్ ట్వీట్ చేశారు. సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలు అఖిల భారత సర్వీస్ ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కిందకు వస్తాయని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని పీవీ సునీల్కుమార్పై అభియోగాలను నమోదు చేసింది.

## హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

ప్రజా గొంతుక డెస్క్ ఎన్సీపీ సీనియర్ నేత, మహరాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్దిఖీ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సిద్దిఖీ హత్యపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సిద్దిఖీ కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు.ఎన్సీపీ సీనియర్ నేత, మహారాష్ట్ర మాజీమంత్రి బాబా సిద్దిఖీ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. సిద్దిఖీ హత్యపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. సిద్దిఖీ కుటుంబసభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ హత్య మహారాష్ట్రలో శాంతిభద్రతల క్షీణతకు నిదర్శనమని అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.బాబా సిద్ధిఖీ శనివారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. బాంద్రాలోని తన కుమారుడి కార్యాలయంలో ఉండగా గుర్తు తెలియని ముగ్గురు దుండగులు ఆయనపై



కాల్పులు జరిపి పారిపోయారు. అప్రమత్తమైన ఆయన భద్రతా సిబ్బంది, కుటుంబ సభ్యులు హుటాహుటిన ముంబైలోని లీలావతి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సిద్ధిఖీ కన్నుమూశారు. అయితే కాల్పులకు పాల్పడ్డ వారిలో ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు.కాగా, సిద్దిఖీ 1999, 2004, 2009 ఎన్నికల్లో బాంద్రా వెస్ట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004, 2009లో రాష్ట్ర మంత్రివర్గం

## కొండా వర్గం రేవూరి వర్గం మధ్య ఫ్లెక్సీల వివాదం



ప్రజా గొంతుక డెస్క్ వరంగల్ జిల్లాలో మరోసారి కాంగ్రెస్లో వర్గ విభేదాలు బయటకు వచ్చాయి. కొండ వర్గానికి రేవూరి ప్రకాష్ రెడ్డి వర్గానికి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతోంది. కొండా వర్గం రేవూరి వర్గం మధ్య ఫ్లెక్సీల వివాదం చెలరేగింది. దసరా బతుకమ్మ వేడుకల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి పేరు లేకపోవడంతో వివాదం మొదలైంది.ఎమ్మెల్యే పేరు పెట్టాలంటూ కొండ వర్గానికి రేవూరి అనుచరులు సూచించారు. రేవూరి ఫోటో లేకుండా ఫ్లెక్సీలు పెట్టడంతో ఫ్లెక్సీలను చించేశారు. ఫ్లెక్సీలు చించి వేసారంటూ రేవూరి అనుచరులపై కొండ వర్గం దాడికి పాల్పడ్డారు. దీంతో గాయాల పాలైన రేవూరి అనుచరులు కొండ వర్గంపై ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని కొండ అనుచరులను అరెస్ట్ చేశారు.ఆధారాలు లేకుండానే తమ కార్యకర్తలను అరెస్ట్ చేశారంటూ కొండ అనుచరులు పేర్కొన్నారు.. గీసుకొండా పోలీస్ స్టేషన్ పరిధిలో 16వ డివిజన్ నర్సంపేట రహదారిపై కొండా వర్గం ధర్నాకు దిగింది. పోలీసులు అదుపులోకి తీసుకున్న తమ వర్గానికి చెందిన కార్యకర్తలను విడుదల చేయాలంటూ ఆందోళన చేపట్టారు. ధర్నా చేస్తున్న కార్యకర్తలపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేశారు. సమస్య వివాదాస్పదం కాకుండా రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలకు నచ్చచెప్పి ట్రాఫిక్ ని క్లియర్ చేశారు. ఈ ధర్నాతో మరోసారి కొండ, రేవూరి ఆధిపత్య పోరు మరోసారి బట్టబయలైంది.

## జనసేన పార్టీ లోకి రాపాక...



ప్రజా గొంతుక డెస్క్ ఏపీ రాజకీయాల్లో రసవత్తరమైన సంఘటన చోటు చేసుకుంది. 2019 ఎన్నికల్లో వైఎస్ జగన్ ప్రభంజనాన్ని తట్టుకుని జనసేన పార్టీ నుంచి గెలిచిన ఒకే ఒక్క ఎమ్మెల్యేగా రాపాక వరప్రసాద్ అప్పట్లో సంచలనం సృష్టించారు. జనసేన నుంచి ఒకే ఒక్క ఎమ్మెల్యే కావడంతో అధికార పార్టీ వైసీపీతోనే సన్నిహితంగా ఉన్నారు. జనసేనను వీడి వైసీపీలో కూడా చేరారు. ఇప్పుడు ఇన్ని రోజుల తర్వాత రాపాక మళ్లీ జనసేన నిర్వహించిన ఓ సమావేశంలో కనిపించడం ఇప్పుడు హాట్ టాపిక్గా మారింది.కోనసీమ జిల్లా మలికిపురంలో కూటమి పార్టీలు నిర్వహించిన క్రియాశీలక కార్యకర్తల సమావేశం నిర్వహించారు. రాజోలు జనసేన ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. ఇదే సమావేశానికి రాజోలు మాజీ ఎమ్మెల్యే అయిన రాపాక హాజరయ్యారు. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ను రాపాక కలవడం ఇది రెండోసారి. దీంతో రాజోలు నియోజకవర్గంలో దీనిపై ఆసక్తికర చర్చ జరుగుతోంది.

త్వరలోనే వైసీపీకి రాజీనామా చేస్తానని రాపాక వరప్రసాద్ ప్రకటించారు.

## 10 వేల మందికి ఉపాధి అవకాశాలు..

### మంత్రి లోకేశ్ ప్రకటన



ప్రజా గొంతుక డెస్క్ విశాఖపట్నానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఏర్పాటు కానున్నట్లు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. విశాఖపట్నంలో భారీగా పెట్టుబడుల ద్వారా టాటా గ్రూపు దాదాపు 10వేల మందికి ఉపాధి అవకాశాల కల్పించనుంది. ఈవీ, ఏరోస్పేస్, పర్యాటక, స్టీలు రంగాల్లో పెట్టుబడులను పరిశీలిస్తామని గతంలోనే టాటా గ్రూపు తెలిపింది..విశాఖపట్నానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఏర్పాటు కానున్నట్లు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. విశాఖపట్నంలో భారీగా పెట్టుబడుల ద్వారా టాటా గ్రూపు దాదాపు 10వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించనుంది. ఈవీ, ఏరోస్పేస్, పర్యాటక, స్టీలు రంగాల్లో పెట్టుబడులను పరిశీలిస్తామని గతంలోనే టాటా గ్రూపు తెలిపింది. ఈ క్రమంలో ఇటీవల టాటా గ్రూపు ఛైర్మన్ చంద్రశేఖరన్ లో మంత్రి నారా లోకేశ్ ముంబయిలో భేటీ అయ్యారు. ఏపీలో ఐటీ రంగం, ఇతర రంగాల్లో అభివృద్ధిపై ప్రజెంటేషన్ ఇచ్చిన లోకేష్.. ఆనంతరం బిగ్ అనౌన్స్ మెంట్ ఉంటుందని తన ఎక్స్ ఖాతాలో లోకేశ్ ప్రకటించారు. అనంతరం 24 గంటల్లోపే విశాఖ సాగర తీరంలో టీసీఎస్ ఏర్పాటు ఖాయం అయినట్లు వెల్లడించారు.

## పరువు లేని వ్యక్తి పరువు నష్టం దావా..

ప్రజా గొంతుక డెస్క్ అక్కినేని నాగార్జున, బిగ్ బాస్ షోపై సీపీఐ నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. పరువు లేని వ్యక్తి పరువు నష్టం దావా వేయడం హాస్యాస్పదం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.అక్కినేని నాగచైతన్య, సమంత విడాకులపై తెలంగాణ దేవాదాయ, పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు




దుమారం రేపిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వల్లే వారిద్దరూ విడాకులు తీసుకున్నారంటూ మంత్రి చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించాయి. దీనిపై అక్కినేని నాగార్జున తన కుటుంబం పరువు పోయేలా మంత్రి సురేఖ మాట్లాడారంటూ నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. మరోవైపు కేటీఆర్ కూడా మంత్రిపై పరువు నష్టం దావా వేశారు. పలువురు సినీ ప్రముఖులు సైతం కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. దీంతో ఆమె తన మాటలు వెనక్కి తీసుకున్నప్పటికీ వివాదం మాత్రం చల్లారలేదు.అయితే తాజాగా ఈ వివాదంలోకి సపఐ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాయణ ఎంట్రీ ఇచ్చారు. అక్కినేని నాగార్జున, బిగ్ బాస్ షోపై సంచలన ఆరోపణలు చేశారు. పరువు లేని వ్యక్తి పరువు నష్టం దావా వేయడం హాస్యాస్పదం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నారాయణ మాట్లాడుతూ.." పరువు లేని వ్యక్తి పరువు నష్టం దావా వేస్తారా?. బిగ్ బాస్ ద్వారా పరువు పోగొట్టుకున్న నాగార్జున.. కొండా సురేఖపై కోర్టులో దావా వేశారు. ఏదైనా ఉంటే కోర్టును సమంత ఆశ్రయించిన అర్థం ఉంటుంది గానీ.. బిగ్ బాస్ ద్వారా అన్ పాపులరైన నాగార్జున దావా వేయడమంటే దానికి అర్థమే లేదు. మంత్రి కొండా సురేఖ తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పారు. ఇంకా దాని గురించి కోర్టుకు పోవాల్సిన పని లేదు.వేయడమంటే అదొక జోక్ తప్ప మరొకటి కానే కాదు" అని అన్నారు.

## 'అలయ్ బలయ్' గొప్ప వేదిక

ప్రజా గొంతుక డెస్క్



తెలంగాణ సంస్కృతి నలు దిశలా వ్యాపించడానికి, మనమంతా ఒక్కటే అనే సందేశం ఇయ్యడానికి 'అలయ్ బలయ్' గొప్ప వేదిక అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాడు రాష్ట్ర సాధన కోసం పొలిటికల్ జేఏసీ ఏర్పాటుకు, సకల జనులు ఉద్యమంలో కార్యోన్ముఖులు కావడానికి కూడా అలయ్ బలయ్ ఒక కారణమని గుర్తుచేశారు. తెలంగాణలో పెద్ద పండుగ దసరా సందర్భంగా రాజకీయాలకు అతీతంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో జరిగిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు పాల్గొని ప్రసంగించారు. గత 19 ఏండ్లుగా ప్రస్తుత హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ గారు అలయ్ బలయ్ నిర్వహిస్తున్నారు. అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయాలను పునరుద్దరించడానికి వారు ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ ప్రజలకు అతి పెద్ద పండుగ దసరా అంటే పాలపిట్ట, జమ్మి చెట్టు గుర్తుకు వస్తాయి. అలాగే అలయ్ బలయ్ అంటే బండారు దత్తాత్రేయ గారు గుర్తుకొస్తారు. దత్తాత్రేయ గారి వారసురాలిగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న బండారు విజయలక్ష్మి కి అభినందనలు. ప్రజా ప్రభుత్వం, పార్టీ పెద్దలంతా అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తెలంగాణ సంప్రదాయాలు కాపాడుకోవడం మన బాధ్యత అని చాటి చెప్పాం.ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గారితో పాటు ఉత్తరాఖండ్ గవర్నర్ గుర్మీత్ సింగ్ , మేఘాలయ గవర్నర్ విజయ్ శంకర్ , రాజస్థాన్ గవర్నర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

# పండుగ పూట ఆ గ్రామంలో విషాదం

**ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి./పాల్వంచ.**



కామారెడ్డి జిల్లా. పాల్వంచ మండలం. బండారమేశ్వర్ పల్లి గ్రామం లో

"అంతటా ఆనందం... కానీ ఆ గ్రామంలో పండుగ పూట విషాదం నెలకొంది. విద్యుదాఘాతానికి ఓ యువకుడు బలయ్యాడు. వివరాల్లోకి వెళితే... పాల్వంచ మండలం బండరామేశ్వర్ పల్లి గ్రామానికి చెందిన శినిగిరి రాజేష్ (17) పొలం వద్దకు వెళ్లాడు. సాయంత్రం 3 గంటలకు వెళ్లిన కొడుకు రాత్రి వరకు రాకపోవడంతో పొలం వద్దకు వెళ్ళి చూడగా పొలంలో విగతజీవిగా పడి ఉండడంతో గుండెలవిసేలా రోదనలతో ఆ కుటుంబం విలవిల లాడింది. ఎవరి ఓదార్పు వారి శోకాన్ని ఆపలేకపోయారు. ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే కర్రతో కోతులను వెళ్లగొట్టే ప్రయత్నంలో 11 కేవీఏ విద్యుత్ లైన్ తాకడంతో విద్యుత్ షాక్ తగిలి మృతి చెందినట్టుగా నిర్ధారించుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు.

విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లనే రాజేష్ మృతి చెందినట్లు గ్రామస్థులు ఆరోపించారు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్ద కు వెళ్లి మరణించాడు. రైతుల పొలంలో వైర్లు కిందికి ఉన్నాయని, పోల్స్ వేయాలని ఎన్నిసార్లు చెప్పినా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోలేకపోవడం వల్లనే మృతి చెందినట్టు ఆరోపించారు."

# అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ షిరిడి హిల్స్ కమ్యూనిటీ హాల్ లో అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి కమిటీ సభ్యులు.



# దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ప్రజాగొంతుక న్యూస్ రాయికల్**

గ్రామంలో ప్రజలపై దాడులు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు రాయికల్ జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళన చేపడతారు. రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో గత కొన్ని రోజులుగా ఏ పండగ జరిగిన ఒక కులానికి చెందిన యువకులు గ్రామస్తులపై దాడులకు పాల్పడుతూ భయాందోళనకు గురి చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. వారిని ప్రశ్నించిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. పోలీసులు దాడులకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





# సనాతన సాంప్రదాయ విలువలను కాపాడుకుందాం

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే%ు% బక్కని నర్సింహులు
"బాబు" అడుగుజాడలో బక్కని
ఐజలో కట్టకింది తిమ్మప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు
ప్రతి విజయదశమికి శమీ పూజలో పాల్గొంటున్న మాజీ ఎమ్మెల్యే బక్కని
దేవాలయంలో సీఎం చంద్రబాబు పేరిట అభిషేకం, అర్చన

ప్రజా గొంతుక /, రంగా రెడ్డి బ్యూరో




షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు సనాతన సాంప్రదాయ విలువలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. దసరా విజయదశమి సందర్భంగా అలంపూర్ నియోజకవర్గంలోని ఐజ గ్రామంలో గల కట్టకింది తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. 2012లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆలయంలో పూజలు నిర్వహించిన జ్ఞాపకాలను ఆయన గుర్తుచేశారు.విజయదశమి సందర్భంగా బక్కని నర్సింహులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి, చంద్రబాబు నాయుడు కోసం ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశీర్వాదంతో తెలుగు ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.నిధులు మంజూరు చేయండికట్టకింది తిమ్మప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని స్థానికులు, బక్కని నర్సింహులు ద్వారా సీఎం చంద్రబాబు నాయుడుకు వినతిపత్రం అందజేశారు.

# ఒక్కొక్క వ్యాధికి తిప్పతీగని ఎలా ఉపయోగించాలో తెలుసుకుందాం.. ఆరోగ్యం మే మహాభాగ్యం.

**ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్ 13.24.**




కామెర్లు....

1.తిప్పతీగ 20-30 మి.లీ కషాయంలో 2 టీ స్పూన్ల తేనెని కలిపి రోజుకు మూడు నుండి నాలుగు సార్లు తీసుకుంటే కామెర్లు మంచివి.

2.తిప్పతీగ 10-20 ఆకులను తీసుకుని మెత్తగా చేసి, ఒక గ్లాసు మజ్జిగలో మిక్స్ చేసి ఫిల్టర్ చేసి ఉదయాన్నే తాగితే కామెర్లు నయమవుతాయి.

దయాబెటిస్....

1.తిప్పతీగ పొడి, ఎర్ర చందనం, ఉసిరి పొడి, పాటు, వేప బెరడు పరిమాణంలో తీసుకొని వాటిని కలిపి మెత్తగా చేసి పక్కన పెట్టుకోవాలి. ఈ పొడిని 10 గ్రాముల చొప్పున తీసుకుని అందులో తేనె కలిపి రోజుకు మూడుసార్లు తినండి. ఇది దయాబెటిస్‌లో ప్రయోజనకరంగా ఉంటుంది.

2.తిప్పతీగ యొక్క 10-20 మి.లీ రసంలో 2 టీ స్పూన్ల తేనెను కలిపి రోజుకు 2-3 సార్లు త్రాగడం కూడా మధుమేహంలో ప్రయోజనకరంగా ఉంటుంది.

3.డయాబెటిస్, వాత రుగ్మత మరియు టైఫాయిడ్ కారణంగా జ్వరం వచ్చినప్పుడు 10 మి.లీ తిప్పతీగ రసం తాగడం మంచిది.

మూత్ర సమస్యలు....

1.తిప్పతీగ యొక్క 10-20 మి.లీ రసంలో, 2 గ్రాముల రాతి భేద పొడి మరియు 1 టీస్పూన్ తేనె కలపండి. తరచుగా మూత్ర విసర్జన చేసే వ్యాధిలో రోజుకు మూడు నుండి నాలుగు సార్లు తీసుకోవడం మంచిది.

ఎసిడిటీ,దగ్గు సమస్య....

1.బెల్లం మరియు పంచదార 10-20 మి.లీ తిప్పతీగ రసంలో తీసుకోవడం వల్ల ఎసిడిటీలో ప్రయోజనకరంగా ఉంటుంది.

2.తిప్పతీగ యొక్క 20-30 మి.లీ కషాయాలను తాగడం లేదా 2 టీస్పూన్ల తేనె కలపడం ద్వారా అసిడిటీ సమస్య నయమవుతుంది. దగ్గు వ్యాధిలో తిప్పతీగ ఉపయోగించండి

3.గోరు వెచ్చని నీటితో తిప్పతీగ రసం నల్ల మిరియాలు కలిపి తీసుకోవడం వల్ల ఛాతీ నొప్పి తగ్గుతుంది. కనీసం ఏడు రోజులు క్రమం తప్పకుండా చేయాలి.

4.తిప్పతీగ ను తేనెతో కలిపి తీసుకోవడం వల్ల కఫం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది.

వెరికోస్ వెయిన్స్ ఏనుగు కాలు సమస్య....

1.10-20 మి.లీ తిప్పతీగ రసంలో 30 మి.లీ ఆవనూనె కలపండి. ప్రతి రోజు ఉదయం మరియు సాయంత్రం ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఏనుగు కాలు ప్రభావంతంగా పనిచేస్తుంది తిప్పతీగతో కుష్టు వ్యాధి చికిత్స

2.10-20 మి.లీ తిప్పతీగ రసం రోజుకు రెండుసార్లు లేదా మూడుసార్లు క్రమం తప్పకుండా కొన్ని నెలలు తీసుకోవడం వల్ల కుష్టు వ్యాధిలో ప్రయోజనకరంగా ఉంటుంది.

మీ ఆయుర్వేద వైద్యులు
డాక్టర్. శివశంకర్.
8978621320

# భద్రకాళి భద్రేశ్వర్ల తెప్పోత్సవంలో పాల్గొన్న "ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

హంస వాహన తాటకం మీద నిర్వహించే జలక్రీడ తెప్పోత్సవంలో
ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్న వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులు
వరంగల్, అక్టోబర్ 13 (ప్రజా గొంతుక):



ఓరుగల్లు భద్రకాళి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా దసరా పండుగ రోజు హంస వాహన తాటకం మీద నిర్వహించే జలక్రీడ తెప్పోత్సవం కార్యక్రమం అంగరంగ వైభోగంగా జరిగింది. ఈ కార్యక్రమానికి శాశ్వత దాతగా ప్రతీ సంవత్సరం వద్దిరాజు రవిచంద్ర కుటుంబ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారు. అదేవిధంగా దసరా రోజు జరిగిన తెప్పోత్సవ పూజా కార్యక్రమంలో భద్రకాళి భద్రేశ్వర్ల దేవతమూర్తుల విగ్రహాలను హంస వాహనాన్ని వివిధ రకాల పుష్పములచే సర్వాంగ సుందరంగా అలంకరించి విద్యుత్ కాంతి వెలుగుల మధ్య వేద పండితులు ఘనంగా నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సమేతంగా నిజరూప అవతారంలో దర్శనమిస్తున్న భద్రకాళీ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శేష భారతి, దేవాలయం ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు, మరియు అర్చకులు నాగరాజు శర్మ, అరవింద్ శర్మ, గణేష్ శర్మ, దత్తు శర్మ వేద ఆశీర్వచనాలతో అమ్మవారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు సోదరులు వద్దిరాజు కిషన్-శశిరేఖ కుటుంబ సభ్యులు, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమామహేశ్వరి,డా. జంగిలి వెంకట్ సునీత, వద్దిరాజు శ్రీనివాస్ శిల్ప, తౌడ్ శెట్టి నరసింహారావు పద్మజ దంపతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.విజయదశమి దసరా పండుగ సందర్భంగా వరంగల్ లోని ప్రముఖ క్షేత్రాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర దేవి శరన్నవరాత్రులను వైభోగవేతంగా నిర్వహించిన ప్రముఖ పుణ్యక్షేత్రలైన హనుమద్గిరి పద్మాక్షి దేవాలయం, మరియు ఆటోనగర్ శ్రీనివాస కాలనీ, శృంగేరి శంకర మఠం, శారదా దేవి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా వేద పండితులు వేద వాయిద్యాలతో స్వాగతం పలికి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో వేద ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేష వస్త్రాలను తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో రవిచంద్ర సోదరుడు వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమామహేశ్వరి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడు

టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ
వరంగల్, అక్టోబర్ 13 (ప్రజా గొంతుక):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనుముల రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని టిపిసిసి గీత సెల్ సెక్రెటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ.. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా నూతనంగా యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. హైడ్రా, మూసి ప్రక్షాళన, యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల పట్ల విజన్ ఉన్న నాయకులు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతాన్ని వదిలి ప్రభుత్వానికి, సలహాలు సూచనలు ఇస్తే బాగుంటుందని, వెంకట రమేష్ గౌడ్ హితువు పలికారు.

# రాబోయేది బీఆర్ఎస్ రాజ్యమే ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కే తారక రామారావు (కేటీఆర్) ను మర్యాదపూర్వకంగా కలిసి విజయదశమి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



భవిష్యత్తులో తెలంగాణలో మళ్లీ బీఆర్ఎస్ రాజ్యమే అవుతుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. విజయదశమి దసరా పండుగ సందర్భంగా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కే తారక రామారావు (కేటీఆర్) ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లో కేటీఆర్ ను శాలువా పూల బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఎంతో ఆత్మీయంగా పలకరించారని, మహబూబ్ నగర్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల ప్రస్తుత రాజకీయ పరిణామాలను అడిగి తెలుసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం రోజురోజుకు తగ్గుతున్నందున, ప్రజలను ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పోరాటాల వైపు ఉద్యమాలు మల్చాలని సూచించారు. ఈ విజయదశమితో అందరి దశ మారాలని, సమాజంలో ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని దుర్గామాతను ప్రార్థిస్తున్నట్లు అన్నారు

# గిరిజనుల సాంప్రదాయాలకు ప్రతీక ముత్యాలమ్మ పండుగ

సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్

ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



గిరిజనుల సాంప్రదాయాలు, ఆచారాలు, మరియు నమ్మకాలను ప్రతిబింబించే ప్రత్యేక పండుగ ముత్యాలమ్మ పండుగ అని సింగిల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామపంచాయతీ సచివాలయంలోని బాల్య తండాలో జరిగిన ఈ పండుగలో గిరిజనుల సాంప్రదాయ పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజన సమాజంలో ముత్యాలమ్మను శక్తి స్వరూపిణిగా గ్రామ దేవతగా పూజిస్తారని తెలిపారు. దసరా పండుగ సమయంలో గిరిజనులు ఆచార ప్రకారం దేవతకు ఆయుధ పూజలు నిర్వహిస్తూ, పల్లకీ ఊరేగింపు నిర్వహించడం ఆనందమని అన్నారు. ఈ పండుగలో అమ్మవారికి కూరగాయలు, పండ్లతో నైవేద్యాలు సమర్పించి, పల్లకీ ఊరేగింపు చేయడం అనేది గిరిజనుల ప్రత్యేక ఆచారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాడమోని శేఖర్ గౌడ్, రాజు నాయక్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ప్రజలు

**కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు అధికారం మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన కమిటీకి శ్రీశైలం గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో జీవించేలా ఆ దుర్గా మాత ఆశీర్వదించాలని ప్రార్థించారు. చెడు పై మంచి సాధించిన విజయమే దసరా పండుగ అని చెడు పై పోరాడి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మనందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు..

## పూలే విగ్రహాన్ని కూల్చిన దుండగలను "వెంటనే శిక్షించాలి"





బహుజన నాయకుల విగ్రహాలపై జరుగుతున్న దాడుల గూర్చి ప్రభుత్వం వెంటనే స్పందించాలి

బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్

వరంగల్, అక్టోబర్ 13 (ప్రజా గొంతుక):

వరంగల్ లోని దేశాయపేట సెంటర్ నందు గల మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగలను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. దేశాయిపేట సికెఎం కాలేజ్ గ్రంథాలయం ముందు గల మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని శనివారం రాత్రి కొంతమంది గుర్తు తెలయని దుండగలు ధ్వంసం చేయగా కూల్చిన విగ్రహన్ని వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ సందర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు ఈ దుండగలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటీవల కాలంలో దేశవ్యాప్తంగా మహనీయులు, బహుజన నాయకుల విగ్రహాల పైన వరుసగా దాడులు జరుగుతున్నాయని, దీని పై ప్రభుత్వం స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వన్ని కోరారు. ఈ కార్యక్రమం లో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కురిమిళ్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సాంబరాజు, విక్రమ్, కొడారి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకుని మృతుని కుటుంబానికి 1,16,000 రూపాయలు ఆర్థిక సాయం చేసిన

మిషన్ భగీరథ మాజీ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్

పసుల శివ ఇద్దరు పిల్లల చదువుల బాధ్యత తీసుకుంటా

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పసుల శివ అనే యువకుడు కొద్దికాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఈరోజు మరణించాడు. ఈ విషాద వార్త తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటిసి ఉప్పల వెంకటేష్, తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేస్తూ పసుల శివ కుటుంబానికి 1,16,000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. అదేవిధంగా, పసుల శివ ఇద్దరు పిల్లల చదువుల బాధ్యతను స్వయంగా తీసుకుంటానని హామీ ఇచ్చారు, తద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంలో గ్రామ ప్రజలు, టిఆర్ఎస్ కార్యకర్తలు కూడా కుటుంబానికి తమ మద్దతు తెలియజేస్తూ సంఘీభావం తెలిపారు.

## శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కుంకుమార్చన పూజలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు

ప్రజా గొంతుక/ కేసముద్రం /అక్టోబర్/ 13



గడప గడపకు ప్రసాదం అందెలా పులిహోర దాతగా చిలువేరు సమ్మి గౌడ్200 మంది మహిళా సోదరీ మణుల తో కలిసి దుర్గామాత ప్రత్యేక పూజలో పాల్గొన్న సమ్మిగౌడ్కేసముద్రం,అక్టోబర్ 13, న్యూస్ తెలంగాణ: కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామం లో శ్రీ భవాని మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బీరన్న దేవుడి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన దేవి శరన్నవరాత్రి 10 వ సంవత్సర ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గాభవాని మాతా కుంకుమార్చనపూజకు హాజరై 200 మంది మహిళా సోదరీమనులతో, కమిటీ సభ్యుల తో కలిసి దేవి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్...అనంతరం అమ్మవారి నవరాత్రి ఉత్చవాళ్ళో అమ్మవారికి సమర్పించినటువంటి వస్త్రాలను,కుంకుమ భరణి ని, కలషమును డ్రా పద్ధతి లో తీసి డ్రా లో గెలుపొందిన విజేతలకు అందజేశారు..ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ ఆ దుర్గామాతకు ఈ విధంగా మొక్కులు చెల్లించే అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి ఉప్పరపల్లి గ్రామ ప్రజలను యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని వేడుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా ఆహ్వానం మేరకు పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థానం లో ఉండే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. అదేవిధంగా అమ్మవారి కుంకుమార్చన పూజలలో వీరితోపాటు ఉప్పరపల్లి వాస్తవ్యులు, భచ్చన్నపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి దివ్య-శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు జీజుల సందీప్, ఉపాధ్యక్షులు గోనె మోహన్ రెడ్డి, కోశాధికారి ఏర్పుల శ్రీనాథ్,సభ్యులు పబ్బతి ప్రశాంత్ గౌడ్, కొమ్మనబోయిన రంజిత్, సోమ మోహన్ రెడ్డి, మధుకర్ రెడ్డి, వినయ్,యనాల అశోక్, రతన్,మెండే రాకేష్ మహిళా సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు...

## దసరా శుభాకాంక్షలు తెలిపిన వెంకట్రామిరెడ్డి.

**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 13:**



దసరా పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్న గారిని మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారిని, మెదక్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ చిలుముల సువాసి రెడ్డి గారికి దసరా పండుగ శుభాకాంక్షలు మర్యాదపూర్వకంగా తెలిపిన మన నాయకుడు శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి. ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాంబండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దంతాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉసిరిక పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కొంతన్ పల్లి చింతల వెంకట్రాంరెడ్డి, యువసేన సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ఉచిత మంచినీటిని ప్రారంభించిన నవీన్ గుప్త.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 13:



మెదక్ జిల్లా.శివంపేట గ్రామం మరియు పరిసర ప్రాంత ప్రజల సౌకర్యం కోసం ఉచిత మంచినీటి ని ప్రారంభించిన మండల కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త. శివంపేటలో గల చలువాది ఆనంద్ రావు వాటర్ ప్లాంట్ వద్ద రోజు ఉదయం 6 గంటల నుండి ఉదయం 9 గంటల వరకు , సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉచిత మంచినీటిని అందిస్తున్నట్టు నవీన్ గుప్త తెలిపారు . వారి తల్లితండ్రులైన కీర్తిశేషులు పులిమామిడి అంజమ్మ మల్లేశం గుప్త గార్ల జ్ఞాపకార్థం ఉచిత మంచినీటిని అందిస్తున్నట్టు తెలిపారు . ఏ ఒక్కరూ కూడా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని మంచినీటిని ఉచితంగా తీసుకెళ్లవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమములో పిఎన్జి వారాల గణేష్ , కాంగ్రెస్ నాయకులు , యువసేన సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుల వృత్తులకు చేయూతను అందించిన వెంకటరామిరెడ్డి.



**శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 13:**

మెదక్ జిల్లా. శివంపేట మండలం,దసరా పండుగ సందర్బంగా కొంతన్ పల్లి గ్రామంలో %రాజ% మాదిగ వారికీ తన సొంత నిధుల నుండి 20, డబ్బులు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ ప్రజా సేవకులు చింతల వెంకటరామిరెడ్డి అన్నగారు ఇవ్వడం జరిగింది ఇ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.

## పాంబండ గ్రామంలో నీటి సమస్య తీర్చిన చింతల వెంకట్రామిరెడ్డి.



**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 13 :**

మెదక్ జిల్లా.శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి తన సొంత నిధులతో అక్షరాలు 40 వేల రూపాయలతో సింగిల్ ఫేస్ బోరు మోటర్, చాటర్, పైప్, కేబుల్, అడిగిన వెంటనే పాంబండ గ్రామ ప్రజలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి గారు, తాజా మాజీ సర్పంచ్ తలారి శివుడు, గ్రామ కమిటీ అధ్యక్షులు మైసయ్య యాదవ్, తలారిశువులు, నరసింహులు గౌడ్, మన్నే లక్ష్మణ్, ఎండీ.జావిద్, కృష్ణ యాదవ్, టి. వీరేష్, రేణు కుమార్, నర్సింలు చారి, యాదగిరి యాదవ్, సత్యనారాయణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి గారిని కలసి దసరా (విజయదశమి) శుభాకాంక్షలు తెలియజేసిన


కార్పొరేటర్ మరియు బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



రంగారెడ్డి జిల్లా బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో, మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే పి.సబితా ఇంద్రారెడ్డి గారిని కలసి దసరా (విజయదశమి) శుభాకాంక్షలు తెలియజేసిన 28వ డివిజన్ కార్పొరేటర్ మరియు బిఎంసి ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కర్ణకోట నరేష్, అమడపురం రాజు గౌడ్, పవన్ కుమార్, కె. శ్రీ హర్ష, నారిమళ్ళ శ్రీనివాస్, శివ, కిట్టు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డిగారికి దసరా శుభాకాంక్షలు

తెలియజేసిన అమడపురం రాజు గౌడ్
కేశంపేట (ప్రజా గొంతుక )



13 అక్టోబర్ రంగారెడ్డి జిల్లా బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మహేశ్వరం నియోజకవర్గం మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి గారిని కలసి, దసరా (విజయదశమి) శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లింగందన వాసి అమడపురం రాజు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, దసరా పండుగ ఉత్సవాలను పురస్కరించుకుని, ప్రత్యేక సందేశాలు మరియు అభినందనలు పంచుకున్నారు.విజయదశమి పండుగ అందరికి ఆనందం, ఆరోగ్యం, సంతోషం మరియు శుభాల కలగాలని కోరుకుంటూ, గౌడ్ వారి ద్వారా పలు శుభాకాంక్షలు తెలియచేశారు.

## దుర్గమ్మ ఆశీస్సులతో ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధించుకుందాం

జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో దుర్గాదేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, అమ్మవారి ఆశీర్వాదంతో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమాన్ని సాధిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ మరియు పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ నాయకత్వంలో ఉద్యమకారుల అందరికీ న్యాయం జరిగే విధంగా చూస్తామని తెలిపారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని.రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో , సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుల సదాశివ.ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి.వేంకటరెడ్డి. రవిందర్ రెడ్డి.పురుషోత్తం రెడ్డి.మేకల శ్రీనివాస్.ఉప్పల సదయ్య.ఉడుత రాజమ్మ. తోగల మల్లయ్య.ఉసుకమల్ల శ్రీనివాస్.బాను.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి.

పలు సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క వినతిపత్రం.
ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



ప్రతిపక్ష రాజకీయ నాయకుల సలహాలు సూచనలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది. అభివృద్ధి కోసం అన్ని పార్టీలను కలుపుకుంటూ వారి సలహాలను సూచనలను తీసుకుంటామని ఇంకోసారి రుజువు చేశారు. మధిర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్న మదిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ను బోనకల్ మండల తెలుగుదేశం నాయకులు కలసి పలు సమస్యల పరిష్కారాల కోసం వినతి పత్రం అందించడం జరిగినది. మండల కేంద్రంలో మూడో రైల్వే లైన్ నిర్మాణం జరుగుతుందన్న ప్రజాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రజల సౌకర్యార్థం రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, గత కొన్ని రోజులుగా బస్టాండ్ కు బస్సులు రావడం లేదని బస్టాండ్ కి బస్సులు వచ్చేలా అధికారులను ఆదేశించాలని , రావినూతల గ్రామంలోని వాగు వద్ద నుండి రైల్వే గేటు వద్ద ఉన్న ట్యాంకు వరకు ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్ ను నూతన పైప్ లైన్ ఏర్పాటు చేయాలని, రావినూతల 11, 12వ వార్డు బోనకలు 11, 12 వార్డులను కలిపి స్టేషన్ బోనకల్ గా నూతన పంచాయతీ ని ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్కకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. వినతి పత్రాలను పరిశీలించిన భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల అధ్యక్షుడు రావుట్ల సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సాదినేని హనుమంతరావు,జిల్లా తెలుగు యువత కార్యదర్శి మైనేని రవికుమార్,ఐటిడిపి నాయకులు షేక్ బాజీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనుల బాంధవుడు రేవంత్ రెడ్డి

బిసి కులగణనపై మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ దేవన్న నాయుడు
వనపర్తి జిల్లా :ప్రజా గొంతుక



అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు సమగ్ర కులగణన ఉత్తర్వులు జివో 18 ని విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం... ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ఈ సందర్భంగా విలేకరులతో వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ గత బి ఆర్ఎస్ ప్రభుత్వం బర్రెలు గొర్రెలు అంటూ బీసీలను భ్రష్టు పట్టించారు అని పేర్కొన్నారు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బీసీలకు సమచిత న్యాయం కల్పిస్తూ ముందుకు వెళుతుందని అన్నారు గతంలో తమిళనాడులో 1982 లో అంబా కర్ కమిషన్ నూరు శాతం జనాభా కుల గణన కుటుంబ సర్వే చేయడం వల్లనే తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లకు ఆధారమైంది. 2016 లో కర్నాటక లో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వ హించడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో హామీ ఇచ్చిన విధంగనే కుల గణన ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు ప్రత్యేక చొరవ తీసుకున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి కి ప్రిన్సి పల్ సెక్రెటరీ బుర్రా వెంకటేశం ప్రత్యేక కృతజ్ఞతలు. మండ్ల దేవన్న నాయుడు కాంగ్రెస్ యువనేత

# భీష్మాచారి ఆధ్వర్యంలో జ్ఞాపిక అందజేత...



**ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :**

ఓదెల నివాసి నేత్రదాత ముద్దసాని సమ్మయ్య సంస్మరణ సభను,వారి నివాసంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో జరిపి ,వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన తల్లి రాజమ్మ భార్య స్వరూపకు జ్ఞాపికను అందజేసి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తీర్థాల కుమార్,బుద్దె మొగిలి,బుద్దె ప్రభాకర్,బోడకుంట శంకరయ్య,క్యాతం మల్లేశం. తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన గురుకుల పూర్వ విద్యార్థి.
వినయ్ ని అభినందించిన ఇన్స్పెక్టర్ రవి
ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు కు చెందిన ఆకునూరు స్వరూప రాజుల మొదటి కుమారుడు ఆకునూరు వినయ్ ఒకటి కాదు రెండు కాదు, ఒక సంవత్సర కాలంలోనే నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన సందర్భంగా జమ్మికుంట పోలీస్ స్టేషన్లో మర్యాద పూర్వంగా పిలిచి శాలువతో సత్కరించి పూల బొకేతో ఇన్స్పెక్టర్ రవి ఘనంగా అభినందించారు.2023 సం.లో కేంద్రీయ విద్యాలయంలో టి జి టి (పి %డ% హెచ్. ఈ)2024 ఫిబ్రవరి లో గురుకులం స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ ( పి. డి)ఇటీవల వెలువడిన డి ఎస్సి ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి ఈ టి ) కరీంనగర్ జిల్లా మొదటి విజేత, డి. ఎస్సీ స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ ఎడ్యుకేషన్) సాధించడం గర్వ కారణమని తెలిపారు.సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టుదల ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని నిరూపించిన వినయ్ యువతకు ఆదర్శమని అన్నారు. వినయ్ ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా కావాలని కోరారు. యువత దేశానికి వెన్నుముక లాంటిదని యువతీ యువకులందరూ ఎలాంటి చెడు వ్యసనాలకు లోను కాకుండా తమ తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేసే విధంగా సన్మార్గంలో నడవాలని కోరారు. కొందరు యువతీ యువకులు వ్యసనాలకు , కోరికలకు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు.ఇంటర్మీడియట్ మరియు డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు తమ ఎమోషన్స్ ను కంట్రోల్ చేసుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని కోరారు.వినయ్ చిన్నతనం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో యూనివర్సిటీలలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సాధించుకోవడం గర్వకారణమని అన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల పూర్వ విద్యార్థులు అంబాల ప్రభాకర్,దొడ్డ కుమారస్వామి, శనిగరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మకు హాజరైన మామిడి వెంకట్.రెడ్డి

**వలిగొండ.13.ప్రజ.గొంతుక.**



నా చిన్ననాటి మిత్రుడు, క్లాస్ మెంట్, కీసర్ల మహేందర్ రెడ్డి మాతృమూర్తి కీసర్ల సావిత్రమ్మ దశదినకర్మ .గోపరాజుపల్లి గ్రామం, వలిగొండ మండలం, లో హాజరై నివాళులర్పించిన తుమ్మల వీరారెడ్డి, తుమ్మల పద్మ, మామిడి వెంకట్ రెడ్డి, ఎలిమినేటి రామ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, తదితరులు

# మండల ప్రజలకు విజయదశమి

## శుభాకాంక్షలు తెలిపిన గంగాపురం సతీష్ గౌడ్

వలిగొండ అక్టోబర్ 13
ప్రజా.గొంతుక ప్రతినిధి



మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాపురం సతీష్ గౌడ్ మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపి అనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని గెలిపించినందుకు మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనిల్ కుమార్ రెడ్డి సారాధ్యంలో మండల ప్రజలు అన్ని విధాలుగా సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన భగవంతుని ఆయన కోరుకున్నారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అన్ని పథకాలు అందుకుంటారని ప్రజాపాలనే కాంగ్రెస్ ప్రభుత్వ దేయమని ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయుధాలని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తోటే ప్రజల ఆకాంక్ష నెరవేరుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజలే నా లక్ష్యం అని ప్రజల కోసం పనిచేస్తానని ప్రతిక్షణం సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతాడని ఈసారి పార్టీ అధిష్టానం అవకాశం ఇస్తే నేను కూడా ప్రజాసేవ చేయడానికి ముందు ఉంటానని సతీష్ గౌడ్ తెలిపారు

# మృతుడి కుటుంబానికి కే హెచ్ ఆర్ ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్
యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలో రహీంఖాన్ పేట గ్రామములో బూరుగు రంగయ్య అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కే హెచ్ ఆర్ ఫౌండేషన్ కొప్పుల హరిదీప్ రెడ్డి 5000 రూపాయలు ఆర్థికసాయం అందించారు,వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సుదగాని లింగయ్య,,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కర్రే అయిలయ్య, బూడిద మహేష్, కర్రే మల్లయ్య,దుంప యాదగిరి, దుంప శివయ్య, కర్రే శ్రీను, ఖమ్మం పటి సోమరాజ్, బురుగు రంగయ్య, గుణగంటి శంభు లింగం, తాళ్లపల్లి సత్తయ్య, దుంప సురేష్, దుంప ప్రవీణ్, పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలిపారు.

# దసరా పండుగ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)

ఆత్మకూరు మండలపరిది లో పల్లెపాడ్ గ్రామంలో దసరా పండుగ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.దసరా పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ఊరేగింపులో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో కలయ తిరుగుతూ గ్రామ సమస్యలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ను గ్రామస్థులు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా కోలాటం డప్పు చప్పులతో స్వాగతం పలికారు.ఆ తర్వాత గుర్జు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేశారు.గతంలో అదే జెండా కార్యక్రమంలో గ్రామ ప్రజలు మీరు ఎమ్మెల్యే గా గెలవాలని కోరగా ఇప్పుడు ఎమ్మెల్యే గా గెలిచి జెండా పండుగ లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# దుర్గామాతశోభాయాత్ర లో పాల్గొన్న

చేకూరి గణేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: అక్టోబర్13:నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలో గత 35 సంవత్సరాలుగా శ్రీ దుర్గా మాత నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. నవరాత్రులను పూర్తిచేసుకుని ఈరోజు దుర్గామాత శోభాయాత్రను కోలాటాల మధ్యలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ,ఏర్పుల రాకేష్ ,కుర్రు రాజు, ఏర్పుల రాజేష్, చింతకింది అజయ్, ఎర్పుల తరుణ్,బడే వంశీ,చింతకింది కృష్ణాజి,కురు మల్లికార్జున్, నిర్వాహకులు గ్రామ పెద్దలు మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై "పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు"




మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలి వివిధ సంఘాల డిమాండ్
వరంగల్, అక్టోబర్ 13 (ప్రజా గొంతుక):

గ్రేటర్ వరంగల్ నగరం దేశాయిపేట పరిధిలోని సికెఎం కళాశాల గ్రంథాలయం నందు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని శనివారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ధ్వంసం చేయడం తో ఆదివారం వివిధ సంఘాల నాయకులు పరిశీలించడం జరిగింది. ఈ విషయంపై పోలీసులు తక్షణమే స్పందించి ద్రోహులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదివారం బీసీ సంఘాల నాయకులు స్థానిక ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి మాట్లాడుతూ.. జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్నవారు ఠాగూర్ మహారాజ్ డి ఎస్ పి యూత్ నాయకుడు, మాడుగుల దినేష్, జన్ను ప్రశాంత్, ధర్మపురి రామారావు బిసి బహుజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి రాజేష్ రజక సెల్ జిల్లా కన్వీనర్, కాసు శిల్ప, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు, రామిని కృష్ణ సుమన్, దామర కొండ కొమురయ్య బీసీ రాజ్యాధికార సమితి ఫౌండర్, కూచన వెంకటేష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయదశమి సందర్బంగా

## పల్లెపహాడ్ లో మాదిగ దండోరా జెండా ఆవిష్కరణ

కమిటీలు, కమిషన్ల పేరుతొ కాలయాపన చేయకుండా తక్షణమే యస్సీ వర్గీకరణ అమలు చేయాలి
యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ
ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూర్ (ఎం)



ఆత్మకూరు మండల పరిధిలో పల్లెపహాడ్ గ్రామం లో విజయ దశమి సందర్భంగావివిధ సామాజిక ,విప్లవ,రాజకీయ ఉద్యమాలలో అశువులు బాసిన అమరవీరుల స్మారకార్థం ప్రతి సంవత్సరం సామాజిక, ఉద్యమ,రాజకీయ జెండాలు గ్రామంలో ఎగుర వేయడం జరుగుతుంది.అందులో భాగంగా ఎమ్మార్పియాస్ వ్యవస్థపాక అధ్యక్షులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ అడుగుజాడల్లో నడుస్తున్న మాదిగ దండోరా (ఎమ్మార్పియాస్ ) పల్లే పహాడ్ గ్రామ శాఖ జెండానుఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ ముప్పై ఏండ్లుగా మంద కృష్ణ మాదిగ నేత్రుత్వంలో యస్సీ వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి న్యాయం కోసం కొట్లాడి అత్యున్నత సుప్రీం కోర్టు నుండి వర్గీకరణ పట్ల అనుకూల తీర్పు సాధించాం అని తక్షణమే తెలంగాణ లో యస్సీ వర్గీకరణ అమలు చేయాలనీ కమిటీలు, కమిషన్లతో కాలాయాపన చేయొద్దని వర్గీకరణ అమలు అయ్యేదాకా ఎంపిక పరీక్షల,ఉద్యోగాల భర్తీ నిలుపుదల చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలోయం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ,యం ఆర్ పీ యస్, యం యస్ పీ మండల, గ్రామ శాఖ నాయకులు పందుల భిక్షపతి మాదిగ, శ్రీరాములు మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ,జీడీ ఎలందర్ మాదిగ,గజ్జెల్లి శంకర్ మాదిగ, యాదగిరి మాదిగ, పరుశరామ్ మాదిగ, చంద్రయ్యమాదిగ, మహేష్ మాదిగ, క్రాంతి మాదిగ తదితర నాయకులు పాల్గొన్నారు

# సిరిసేడు లో ఘనంగా శమి పూజ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/జమ్మికుంట టౌన్



ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో శ్రీ అపర్ణ సోమేశ్వర స్వామి దేవస్థానంలో విజయదశమి పండుగ సందర్భంగా శనివారం శమి పూజ కార్యక్రమాలు ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. విజయదశమి పండుగ ని పురస్కరించుకుని శనివారం సాయంత్రం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయం నుండి భక్తులు గ్రామస్తులు సిరిసేడు, పాతర్లపల్లి గ్రామాల మధ్య ఉన్న అతి పురాతనమైన జమ్మి చెట్టు వద్దకు భక్తులందరూ చేరుకొగా అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ శమి పూజా కార్యక్రమాలు నిర్వహించి,భక్తులకు జమ్మి చెట్టు ఆకులు అందిస్తూ ఆశీర్వదించారు..దేవా ఫోటో స్టూడియో ఆధ్వర్యంలో హాజరైన భక్తులకు లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొండ విజయ్, ఆలయ అర్చకులు భైరవభట్ల నరేందర్ శర్మ,అలయకమిటి కోశాధికారి మురహరి నరేందర్,కొక్కుల దేవేందర్, లక్ష్మీపతి, రైతు సమన్వయ సమితి సభ్యులు ముస్తఫా ఖాన్, మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమారస్వామి, వంగ రామకృష్ణ, కురిమిండ్ల చిరంజీవి,మురహరి పూర్ణ చందర్,బుర్ర రాములు,కట్కూరి సురేష్,నహీం పాషా,గన్ను రమేష్, సంపత్,రాజు,సతీష్,రమేష్,చిరంజీవి,రమేష్,తిరుపతి గ్రామస్థులు పాల్గొన్నారు..

# బతుకమ్మని పేర్చిన మహిళలను ఘనంగా సన్మానించారు

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



శ్రీ ఆంజనేయ అయ్యప్పస్వామి దేవాలయంలో అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ లలితంబికా అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం బతుకమ్మ కనక దుర్గ అమ్మవారి నిమజ్జనముతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ గంగాపురం రాజేందర్ పాల్గొని బతుకమ్మ ప్రాశస్త్యం , అమ్మవారి ఉత్సవాల గురించి మాట్లాడారు. అలాగే చిన్నారులకు జాతీయ నాయకుల చిత్రాలు ఉన్న పుస్తకాలు పంపిణీ చేశారు. పుస్తక పఠనం ప్రతి ఒక్కరూ అలవరచుకోవలని కోరారు. చదువులో ఎంత ఉన్నతంగా రాణిస్తే భవిష్యత్తు అంత బాగుంటుందని తెలిపారు. అందమైన బతుకమ్మని పేర్చిన మహిళలను కండువాలు కప్పి సత్కరించారు. తీరొక్కపూలతో పేర్చిన బతుకమ్మ అద్భుతంగా ఉందని మెచ్చుకొన్నారు. అంజనీమాత సేవాసమితి ఆధ్వర్యంలో ధార్మిక, భక్తి, సామాజిక కార్యక్రమాలు ఎంతో చక్కగా నిర్వహిస్తున్నారని తెలిపారు.అంజనీ మాత సేవాసమితి సభ్యురాలు వరలక్ష్మి, ఆనంద్ కుమారుడు వినయ్ ను ప్రభుత్వ వైద్య ప్రవేశం పొందినందుకు రాజేందర్ ఘనంగా సన్మానించారు. జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ గా నియమితులైన గంగాపురం రాజేందర్ ని ఈ సందర్భంగా అంజనీమాత సేవాసమితి కార్యనిర్వాహన అధ్యక్షుడు మండికారి బాలాజీ,అధ్యక్షురాలు రాజపుత్ర సునీతాబాయిల ఆధ్వర్యంలో అందరూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు అశోక్ రెడ్డి, అంజనీమాత సేవాసమితి ఉపాధ్యక్షుడు శివ్వా కృష్ణవేణి,సంగీతాబాయి, కోశాధికారి ఓబులశెట్టి హేమలత, కార్యదర్శులు సంధ్యా బాయి, అశ్విని, వైష్ణవి, గంగబాయి,శాంతాబాయి, వరలక్ష్మి,సాయిలీల,గో రక్షా ప్రముఖ్ రంగినేని రవీందర్, ఓబులశెట్టి హరికృష్ణ, రాజపుత్ర జయరాం,నీల, శ్రీనివాసులు, సత్యనారాయణ సింగ్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో జీవశాస్త్రం సబ్జెక్టుపై వరంగల్ జిల్లా 5వ ర్యాంక్ సాధించిన తుడుం సుధాకర్

ప్రజా గొంతుక ప్రతినిధి: శాయంపేట అక్టోబర్ 13



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన తుడుం సుధాకర్ డిఎస్సీ ఉపాధ్యాయ పోటీ పరీక్షల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 5వ ర్యాంక్ పొంది ఉపాధ్యాయ ఉద్యోగం సాధించాడు సుధాకర్ ఎంఎస్సీ , బీఈడీ చదివి ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా కొనసాగుతూ డీఎస్సీకి పరీక్ష రాసి ఉద్యోగం సాధించాడు ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన తండ్రి తుడుం కొమురయ్య తనని ఎంతో కష్టపడి చదివిపించాడని ఇందుకు మా నాన్నకి రుణపడి ఉంటానని తెలిపారు ఉద్యోగం సాధించినందుకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు సుధాకర్ అభినందించారు.

# దుర్గా మాతను దర్శించుకున్న..బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్:
అక్టోబర్13:నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గం.పెద్దవూర మండల కేంద్రములో పెద్దవూర భవాని యూత్ ఆహ్వానం మేరకు.శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగాశ్రీ దుర్గా మాతను దర్శించుకున్న....బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గా మాతను దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజకు విచ్చేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో.తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్,భవాని యూత్,గ్రామ యువకులు,గ్రామస్తులు మరియు తదితరులు పాల్గొన్నారు...

# అశ్వ వాహనంపై జమ్మిగడ్డకు బయలుదేరిన పార్వతి, పరమేశ్వరులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డకు అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం భక్తుల అనుగ్రహం కొరకు పార్వతి పరమేశ్వరుల విగ్రహాలను అశ్వ వాహనంపై జమ్మిగడ్డకు బయలుదేరినట్లు శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, ఉమ్మడి నల్లగొండ జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు వలివేటి వీరభద్ర శర్మ ఆదివారం తెలిపారు. స్థానిక శ్రీ అన్నపూర్ణ సహిత విశ్వనాథ స్వామి దేవాలయంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవి శరన్నవరాత్రులలో భాగంగా చివరి రోజు శమీ పూజ, భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

# యువ రైతు భౌతికాయానికి నివాళులు అర్పించి పాడే మోసిన ఏ కే ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్:
అక్టోబర్13:నాగార్జున సాగర్ నియోజక వర్గం



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండలం పుల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువ రైతు, కల్మషంలేని మనస్తత్వం,గొప్ప మానవతావాది అయిన మనాది చిన్న పురుషోత్తం యాదవ్ నెల రోజు క్రితం రోడ్డు యాక్సిడెంట్ గురై కోమా లోకి పోవడం జరిగింది, చికిత్సపోందుతూ నిన్న మరణించినారు అట్టి విషయం తెలుసుకొని వారి గృహానికి వెళ్ళి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుంటుంబానికి ప్రగాఢ సానూభూతిని తెలియజేస్తూ ఈ సందర్భం గా అనిల్ కుమార్ మాట్లాడుతూ పురుషోత్తం ఎల్లప్పుడూ గొప్ప అభ్యుదయ భావాలు కల్గి బహుజనులు హితం కోరేవారని, కల్మషంలేనివ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరం అని విచారం వ్యక్తం చేశారు ఆనంతరం పాడే మోయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు

# నిరంకుశ మతోన్మాద పాలన వల్లే ప్రొఫెసర్ సాయిబాబా అకాల మరణం

సాయి బాబా మృతికికేవీపీఎస్ ప్రఘూడ సంతాపం
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్:
అక్టోబర్13:నాగార్జున సాగర్ నియోజక వర్గం




మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ మేధావి సంపూర్ణ వికలాంగుడైన ప్రొఫెసర్ సాయి బాబానుపదేళ్లు తప్పుడుఅభియోగాలపై జైల్లో నిర్బంధించిన నిరంకుశ మతోన్మాద బీజేపీ పాలనవల్లే ఆయన అకాల మరణం చెందాడని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవిపిఎస్ ) నల్లగొండ జిల్లా కమిటీ పేర్కొన్నది.అక్టోబర్ 12న హైదరాబాద్ నిమ్స్ లో తుది శ్వాస విడిచిన ప్రొఫెసర్ సాయిబాబా కు కేవిపిఎస్ ప్రఘూడ సంతాపం ప్రకటించింది ఆయన మరణం భావి భారత్ కు తీరని లోటని కేవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను నిడమనూరు లో మాట్లాడుతూ అన్నారు సంపూర్ణ వికలాంగుడైన సాయి బాబా ను మతోన్మాదుల పదేళ్ల పాటు నిర్బంధించిందని ఆయన ఆరోగ్యం పూర్తిగా క్షీణించిన కనీస మానవీయతను మోడీ ప్రభుత్వం చూపించలేదన్నారు తర్వాత నిర్దోషి అని తీర్పు వచ్చిందన్నారు.ఆయన చావుకు మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలని చెప్పారు. నిరపరాధిగా చివరకు న్యాయస్థానం తీర్పు ద్వారా విడుదలైనప్పటికీ అప్పటికే ఆరోగ్యం దెబ్బతిన్నదని చెప్పారు సమత సమాజం కోసం ఆయన కన్న కలలను సాకారం చేయడానికి నేటి తరం కృషిచేయడం ద్వారా ఆయన ఆశయాలు నెరవేర్చాలని కేవిపిఎస్ పేర్కొన్నది ఆయన మృతికి కేవీపీస్ నల్లగొండ జిల్లా కమిటీ ప్రఘూడ సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపింది.

# దసరా ఉత్సవాల్లో కేయం ప్రతాప్

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో విజయదశమి సందర్భంగాశ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో శ్రీ రామాంజనేయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలకురావణ దహన కాండ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామాంజనేయ యువజన సంఘం చైర్మన్, కె.యం.ప్రతాప్ గౌడ్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కేపీ విశాల్ గౌడ్ లు హాజరయ్యారు.ఉత్సవ కార్యక్రమంలో భాగంగా శాంతికి జీవనంగా తెల్ల పావురాలను ఎగరవేశారు. ఓం జెండా ఆవిష్కరణ,జమ్మి చెట్టు పూజ, బాణాసంచా అనంతరం శ్రీ రావణ దహన కార్యక్రమాన్ని ప్రతాప్ గౌడ్ చేతుల మీదుగా చేయించారు.అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి దేవి దర్శనం ఆ తదుపరి అలైబలై ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలను తెలియజేసిన ప్రతాప్ గౌడ్, విశాల్ గౌడ్,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ గ్రామం చుట్టుప్రక్కల కాలనీలలో,బస్తీలలో ప్రైవేట్ వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్లు డాక్టర్ రామచందర్, డాక్టర్ సురేష్, డాక్టర్ స్వాతి రెడ్డి, డాక్టర్ విశాల్, డాక్టర్ ఉదయ్ గౌడ్, డాక్టర్ విజయ్ ప్రేమ్, ఫార్మసిస్ట్ వెంకటరెడ్డి, ప్రైవేట్ విద్యా సంస్థలను నెలకొల్పి నాణ్యమైన విద్యను అందిస్తున్న స్కూల్ కరెస్పాండెంట్లను వారి యొక్క సేవలను గుర్తిస్తూ జగత్ గౌడ్, మంథని పద్మ, చింతల మానస్ యాదవ్ లను శాలువా మెమెంటో తో సత్కరించారు.కుత్బుల్లాపూర్ గ్రామ పెద్దలను,చుట్టుపక్కల కాలనీలా,బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఠాకూర్ రాజేందర్ సింగ్,చెరుకుపల్లి శివారెడ్డి, ఉల్ఫీ సత్తయ్య,గౌరిగే సత్తయ్య,వడ్ల శ్రీరాములు,కృష్ణ,శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం..సొంతూరు కొండారెడ్డిపల్లిలో మురిపెం





**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :**



సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి హెూదాలో తొలిసారి తన సొంతూరు వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి వచ్చారు.పండగ సందర్భంగా ప్రతి ఏటా తన కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి దసరా వేడుకలు జరుపుకోవడంతో గ్రామస్తులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. గ్రామంలో రేవంత్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు.మధ్యాహ్నం రెండు గంటల 45 నిమిషాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ లో తన సొంత గ్రామానికి వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు డాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ రాజేష్ , వాకిటి శ్రీహరి ,ఉమ్మడి పాలమూరు జిల్లా నుండి ఆయా ప్రాంతాల నుండి తరలివచ్చిన నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా గ్రామస్తులు టపాసులతో..బతుకమ్మ ఆడుతూ..ఊరేగింపు గా వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు.గ్రామానికి చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. కమ్యూనిటీ భవనం కు శంకుస్థాపన, 55 లక్షలతో నిర్మించిన మోడల్ గ్రంథాలయం, 70 లక్షలతో అధునాతన సదుపాయాలతో నిర్మించిన కమ్యూనిటీ భవనం, ప్రహరీ గోడ, 72 లక్షల వ్యయంతో మోడల్ గ్రామ పంచాయతీ భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. 64 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ప్రయాణ ప్రాంగణం, దీపాలంకరణ పనులకు, 18 కోట్లతో చేపట్టే భూగర్భ మురుగునీటి పైపులై, మురుగునీటి శుద్ధి కేంద్రం, అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, 32 లక్షలతో నిర్మించే చిల్డ్రన్స్ పార్క్, బహిరంగ వ్యాయామాల నిర్మాణాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేశారు. అనంతరం దాదాపుగా గంటన్నర పాటు తన కుటుంబ సభ్యులతో గడిపారు. అనంతరం వేలాదిగా తరలివచ్చిన గ్రామస్తులు, అభిమానులతో కలిసి జమ్మి చెట్టు వద్దకు ఊరేగింపుగా కాలినడకన వెళ్లారు. ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు, తన మనవడు, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోకి తిరిగి చేరుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద గ్రామస్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

# యువత క్రీడల్లో రాణించి జీవితంలో స్థిరపడాలి

**శివాజీ క్రికెట్ క్లబ్ సౌజన్యంతో కేసీఎల్ సూపర్ 8 ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు**

**మొదటి బహుమతి 20,వేలు స్వామి అన్నా ట్రస్ట్ చైర్మన్ కుమ్మరి స్వామి విరాళం రెండవ బహుమతి 10,000 వేలు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి విరాళం**





కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో శివాజీ క్రికెట్ క్లబ్ సౌజన్యంతో కేసీఎల్ సూపర్ 8 ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా నిర్వహించినారు.ఈ టోర్నమెంట్ లో శిల్డ్ బహుమతులు నాగని భీమయ్య తనయుడు ఆంజనేయులు,మేనేజ్మెంట్ జెట్టుకు టీ షాట్స్ నాగని వెంకటేష్ తనయుడు మురళి,దాతలుగా ఉండి అందజేశారు.టెంట్ దాత దొమ్మ రమేష్,వాటర్ అంజి, బాల్స్ మార్వాడి జ్యువిలర్ విజయ్ అందించడం జరిగింది. వారికీ ఆర్గనైజేషన్ తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా ఈ క్రీడా పోటీలలో మొదటి బహుమతిగా గెలుపొందిన మక్త వెంకటాపూర్ జెట్టుకు 20 వేలు స్వామి అన్నా ట్రస్ట్ చైర్మన్ కుమ్మరి స్వామి విరాళం అందించారు. ద్వితీయ బహుమతిగా గెలుపొందిన శివాజీ క్రికెట్ క్లబ్ కెసిఎల్ సూపర్ 8 ఆర్గనైజేషన్ టీముకు డీసీసీ ఉపాధ్యక్షులు బొలుసని భీంరెడ్డి తనయుడు జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ కార్యదర్శి బొలుసని శ్రీధర్ రెడ్డి విరాళం 10 వేలు అందించారు.ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు శివాజీ క్రికెట్ క్లబ్ వ్యవస్థాపకులు సీనియర్ క్రీడాకారులు 2003 సంవత్సరంలో జిల్లా స్థాయి లేవల్లో టోర్నమెంట్ నిర్వహించిన కెప్టెన్ గుడాల వెంకటేష్,వైస్ కెప్టెన్ తుప్పలి అశోక్ కుమార్,శావుకు శ్రీనివాస్,పురుషోత్తం,ముజాహిద్ ఖాన్,గాండ్ల రమేష్,మైమూద్,సుంకరి వినోద్ కుమార్,చంద్రలింగం,బస్వరాజ్,చంద్రకాంత్,కటిక రాజు,తుప్పలి ఆనంద్ కుమార్,నాగని వెంకట్ రాములు,గాదే మహిపాల్,వెంకటేష్,ఘంటసాల పెంటయ్య,రాఘవులు,మురళి, విజయ్,సంతోష్,రమేష్,నరేందర్, గొల్ల నారాయణ,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ పలువురు క్రీడాకారులను సూపర్ 8 ఆర్గనైజర్స్ ఘనంగా శాలువా మెమొంటోతో సన్మానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మనిషిని ఆరోగ్యంగా మరియు మానసికంగా ఎదగడానికి ఉపయోగ పడతాయని అన్నారు. యువకులు క్రీడల్లో రాణించి శారీరక మానసిక దృఢత్వాన్ని పెంచుకొని క్రీడల్లో మండల స్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్రస్థాయి,జాతీయ స్థాయిలో ఎదగాలని ఆకాంక్షించారు.భవిష్యత్తు తరాలు శారీరక ధారుడ్యం,మానసిక ఉల్లాసంతో ఎదిగేందుకు తోడ్పడేందుకు ఈ క్రీడలు ఉపయోగపడతాయని కొనియాడారు.క్రీడల వల్ల జీవన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సూచించారు.ప్రతి ఒక్క క్రీడాకారుడు స్నేహ భావంతో క్రీడలను ఆడాలని అన్నారు.ముఖ్యంగా 22 సంవత్సరాల తర్వాత దసరా పండుగలు పురస్కరించుకొని కు కుల్కచర్ల సూపర్ 8 క్రీడా ఆర్గనైజేషన్ పిలుపుమేరకు గ్రామంలో నిర్వహించిన విజయదశమి క్రీడా మహెూత్సవాలకు ముఖ్య అతిథులుగా పిలిచి మరొకసారి శివాజీ క్రికెట్ క్రీడాకారులను ఒక తాటిపైకి తీసుకువచ్చి వారిలో దాగి ఉన్న క్రీడా అభిమానాన్ని నైపుణ్యాన్ని మరొక్కసారి ఇతర క్రీడాకారులకు గుర్తు చేయడము చాలా సంతోషకరమైన విషయమని కొనియాడారు.22 సంవత్సరాల తర్వాత వారి వారి ఉద్యోగరీత్యా,బిజినెస్ పరంగా బిజీగా ఉన్నా పూర్వ క్రీడాకారులను మరొకసారి సొంత గ్రామంలో కలుసుకొని వారి ఆప్యాయతలను అనురాగాలను అందరితో పంచుకోవడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.శివాజీ క్రికెట్ వ్యవస్థాపక ఆర్గనైజర్లు గుడాల ఆనందం,హబీబ్,హన్మంత్ మరణించారు. వారు మన నుండి దూరం కావడం బాధాకరమని వారికి ఒకసారి మనస్ఫూర్తిగా నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సూపర్ 8 ఆర్గనైజేషన్ సభ్యులు రమేష్,రవి,జెల్ల నర్సిములు,వినోద్,నరేష్,తిరుపతి,యాదయ్య,అంజి,కేశవ్,సురేష్,వివిధ గ్రామాల క్రీడాకారులు,గ్రామ పెద్దలు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి



**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ డిమాండ్.**

**ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:**

గౌరారం శాఖ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ లో కామ్రేడ్ మడకం ఆదెయ్య జెండా ఆవిష్కరణతో ఘనంగాజరిగింది. ఈ మహాసభకు అధ్యక్షుడిగా మడకం నారాయణ వ్యవహరించారు. పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి సాధించామని చెబుతున్న పాలకులు ఏజెన్సీలో వైద్యం అందక ఆదివాసుల ప్రాణాలు గాలిలో కలిసిపోవటాన్ని ఏ అభివృద్ధి కింద చూడాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిస్థాయి వైద్యులు లేక అనేక అవస్థలు పడుతున్న ఏజెన్సీ ప్రజల పట్ల చిన్నచూపు చూస్తున్నారు అని అన్నారు. ఇద్దరు ప్రభుత్వ వైద్యులు ఉండవలసిన ములకపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో నేటికీ ఒక వైద్యుడు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని దీనివలన వైద్యం అందక ప్రజలు ఇబ్బంది పడవలసి వస్తుందని ఆయన అన్నారు.ఇద్దరు వైద్యులు ఉండి ఉంటే ఉయిక సమ్మక్క ప్రాణాలు కోల్పోయేది కాదని వెంటనే రెండో వైద్యుని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడంతో ఈ ప్రాంత ఆదివాసి ప్రజలతో పాటు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. అట్లాగేరక్తహీనత, అతిసారం, వైరల్ ఫీవర్ లతో ఇబ్బంది పెడుతున్న ప్రజలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్మం చంద్రయ్య,, గోవర్ధన్, రమేష్, గోపాల్, కణితి లలిత, సోంది రాజమ్మ ఆదయ్య, నారాయణతదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఘనంగా దసరా ఉత్సవాలు

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దసరా ఉత్సవాలు ఘనంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రావణాసురుని వద మరియు నాగుపాము ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,సీఐ మన్మధ రాజు, పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం పెద్దలు మంచికంటి భాస్కర్ గుప్త, సోమవారం సత్తయ్య గుప్త, చౌటుప్పల్ మండల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్త,నాంపల్లి శ్రీనివాస్ కేకమల్ల శ్రీనివాస్ దాచేపల్లి శ్రీనివాస్ నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించిన మున్సిపల్ చైర్మన్ దంపతులు

**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**





యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి వారికి మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్య దంపతులు ఒడిబియ్యం సమర్పించారు.శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా ఆదివారం రోజున అమ్మవారి శోభాయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,బొబ్బిలమురళీ,మొగుదాల రమేష్,మునుకుంట్ల సత్యనారయణ, గుజ్జులా సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హర్యానా గవర్నర్ ఆధ్వర్యంలో ఆలయ్ బలాయ్ కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి షేక్ షాకీర్ అక్టోబర్13:(నాంపల్లి) హైదరాబాద్



అలయ్ బలయ్ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో కుమార్తె విజయలక్ష్మి ఆహ్వానం మేరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఈ కార్యక్రమం పాల్గొన్న బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర మహిళా కన్వీనర్ బానోత్ జ్యోతి నాయక్ కి బహుమతి అందించిన విజయలక్ష్మి అక్కయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# ములకలపల్లి మండలం లో పర్యటించిన ఎమ్మెల్యే జారే

ప్రజా గొంతుక అక్టోబర్ 13 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో పలు శుభకార్యములలో పాల్గొన్న అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ.ముందుగా మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన రాయల్ ఫంక్షన్ హాల్ ను యాజమాన్యం ఆహ్వానం మేరకు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.అనంతరం పాన్ షాప్ శ్రీను సతీమణి రమాదేవి, మండల కేంద్రంలో ప్రముఖ వ్యాపారి బిక్కుమళ్ల సుధాకర్ అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.తిమ్మంపేట గ్రామంలో తాండ్ర ప్రభాకర్ తమ్ముడు తాండ్ర శ్రీనివాసరావు.మనవరాలు ఓణీల వేడుకకు హాజరై చిన్నారిని దీవించారు.పొగల్లపల్లి గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన కొమ్మరాజు శ్రీనివాసరావు కుమార్తెను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాలకుర్తి రత్న భూషణం వాళ్ల ఇంటి దగ్గర టీ తేనీటి విందు లో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్,ములకలపల్లి మాజీ జెడ్పీటీసీ బత్తుల అంజి బాబు,మాజీ సర్పంచ్ కారం సుధీర్,గాడి తిరుపతి రెడ్డి,సురభీ రాజేష్,శనగపటి రవి,పాలకుర్తి సుమీత్,మడకం చిరుమప్ప,ముదిగొండ శివ,దుగ్గి సంపత్ కుమార్ సోయం నాగరాజు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లెక్సీ ఏర్పాటు పై కాంగ్రెస్ లో వివాదం

ఎమ్మెల్యే రేవూరి ఫోటో లేదని ఘర్షణ
కొండా వర్గీయులు దాడి చేశారని ఫిర్యాదు
కొందరిని అదుపులోకి తీసుకున్న గీసుకొండ పోలీసులు
నిరసనగా ధర్మారం ప్రధాన రహదారిపై రాస్తారోకో
గీసుకొండ పోలీస్ స్టేషన్ కు చేరుకున్న మంత్రి సురేఖ
డిసిపి, ఏసిపి, సీఐని రిలీవ్ చేయాలని డిమాండ్
మంత్రితో మాట్లాడిన సీపీ అంబర్ కిషోర్ ఝా

వరంగల్, అక్టోబర్ 13 (ప్రజా గొంతుక):



పరకాల శాసనసభ నియోజకవర్గం పరిధిలో అధికార పార్టీలో వర్గ పోరు రోజురోజుకు ముదురుతుంది. స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు వర్గాల మధ్య వార్ నడుస్తుంది. కొద్ది నెలల క్రితం ఎమ్మెల్యే రేవూరి, మంత్రి కొండా సురేఖ మధ్య ఫోన్ లో జరిగిన వాగ్వాదం ఆడియో ఒకటి వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఎమ్మెల్యే రేవూరి, మంత్రి సురేఖ వర్గాల మధ్య వివిధ సందర్భాల్లో ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా దసరా పండుగను పురస్కరించుకొని గీసుకొండ మండలం ధర్మారం వద్ద వెలిసిన ఓ ఫ్లెక్సీ ఇరు వర్గాల మధ్య వివాదానికి దారి తీసింది. ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ధర్మారంలో కొండా వర్గీయులు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీలో ఎమ్మెల్యే రేవూరి ఫోటో లేదని ఆయన వర్గీయులు పేర్కొనడం, తర్వాత ఇక్కడ ఫ్లెక్సీ ధ్వంసం కావడంతో శనివారం రేవూరి, కొండా వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. తనపై ఆరుగురు వ్యక్తులు దాడి చేశారని ధర్మారంలోని కాంగ్రెస్ కార్యకర్త ఒకరు ప్రత్యర్థి వర్గానికి చెందిన కాంగ్రెస్ లోని ఆరుగురు కార్యకర్తలపై ఇచ్చిన ఫిర్యాదు మేరకు గీసుకొండ పోలీసులు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. నిరసనగా కొండా వర్గీయులు ఆదివారం ఆందోళనకు దిగారు. దర్మారంలో రాస్తారోకోపోలీసులు అదుపులోకి తీసుకున్న వారిని విడిచి పెట్టాలనే డిమాండ్ తో ధర్మారం వద్ద వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. దీంతో వాహనాల రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పోలీసులకు, రాస్తారోకోలో పాల్గొన్న వారి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో మంత్రి సురేఖ నేరుగా ధర్మారం నుంచి కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఒక ఆటోలో గీసుకొండ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిపై చేయి చేసుకున్న డిసిపి, ఏసిపి, ఇన్ స్పెక్టర్ ను విధుల నుంచి రిలీవ్ చేయాలని మంత్రి డిమాండ్ చేశారు. సమాచారం తెలియగానే కొండా వర్గీయులు వివిధ గ్రామాల నుంచి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. దీంతో కొద్దిసేపు స్టేషన్ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అప్పటికే వరంగల్ పోలీస్ కమిషనర్ అర్బన్ అంబర్ కిషోర్ ఝా గీసుకొండ పోలీస్ స్టేషన్ కు చేరుకొని మంత్రితో మాట్లాడారు. కొద్దిసేపటి తర్వాత మంత్రి సురేఖ స్టేషన్ నుంచి వెళ్లిపోయారు. ఎమ్మెల్యే రేవూరి వర్సెస్ కొండా వర్గీయుల మధ్య జరుగుతున్న వార్ ప్రస్తుతం సర్వత్రా చర్చనీయాంశమైంది.

# గోల్డెన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల మున్సిపాలిటీ స్థానిక బంగారుగడ్డ లో రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులుగా పదవికి ఎంపికైన అటువంటి మహమ్మద్ జావిద్ ఖాన్ మొహమ్మద్ ఖదీర్ ఖాన్ మరియు హసీనా బేగం నాజియా బేగం ను బంగారిగడ్డ కు సంబంధించిన గోల్డెన్ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ లాయక్ అలీ ఘనంగా సన్మానం చేయడం జరిగినది. లాయక్ అలీ మాట్లాడుతూ నిరుద్యో యువతి యువకులు ప్రభుత్వము ద్వారా ఏర్పాటు చేసే ఉద్యోగాలలో ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి విధిగా పాల్గొనాలని ఇలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గురువులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించడంలో తమ వంతు సహకారం అందించాలని మరియు యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో నడిచినప్పుడు ఇలాంటి ఉద్యోగాలు సాధించడం జరుగుతుందని పై నలుగురిని చూసి గర్వంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గోల్డెన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ముషీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి అప్సర్ ,స్థానిక కౌన్సిలర్ బాబా షరీఫ్ ,చోటే భాయ్, స్థానిక మజీద్ కమిటీ ఇమామ్ కామ్రుద్దీన్, ఇబ్రహీం సర్ఫరాజ్,శపాయ తల్లి ,ఎజాస్ కరీం ,హాజీ ,ఇస్మాయిల్ ,లతీఫ్, నహీం ,జాఫర్ ,ఆరిఫ్, రియాజ్, అల్తాఫ్ అలీ, ఆమేర్ తదితరులు పాల్గొని దీవెనలు అందించారు



## ఇటు ఊరు కు అటు తల్లిదండ్రులకు

# పేరు తెచ్చిన సౌజన్య

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట మండలం

జీవితంలో పట్టుదల ఉంటే సాధించ లేనిది ఏది ఉండదని రాక్ స్టార యూత్ అధ్యక్షులు పోన్న శేఖర్ అన్నారు. శనివారం రాత్రి మండలంలోని ఆలీంపూర్ గ్రామానికి చెందిన తేలుకంటి సౌజన్య ఎంతో పట్టుదలతో చదివి డీఎస్సీ 2024లో స్పెషల్ ఎడ్యూకేషన్లో జనగామ జిల్లాలోనే నాలుగో ర్యాంకు సాధించి ప్రభుత్వ ఉపాధ్యాయురాలి ఉద్యోగం సంపాదించి అటు కన్న తల్లితండ్రులకు, ఇటు ఊరికి మంచి పేరు తెచ్చిందన్నారు. సమాజంలో సగబాగంకు పైగా ఉన్న మహిళలు సాధించ లేనిది ఏది ఉండబోదన్నారు. ప్రత్యేక డీఎస్సీలో రెండేళ్లు శిక్షణ పొంది టెట్ పాసై, తర్వాత సీఎం రేవంత్రెడ్డి ప్రకటించిన డీఎస్సీలో అరవైకి పైగా మార్కులు సాధించి ఉపాధ్యాయ పోస్టును దక్కించుకోవడం పట్ల వారు అభినందించారు. ఈ రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగం దొరకాలంటే ఎంతో కష్టమన్నారు. పేద కుటుంబలో పుట్టినా చదువులో రాణించి తన ప్రతిభను కనబర్చి ఉపాద్యాయురాలిగా ఉద్యోగం సంపాదించడం గ్రామానికే వన్నె తెచ్చిందన్నారు. సౌజన్యను చదువుకున్న ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు కార్యక్రమంలో సభ్యులు గంగరబోయిన నర్సిములు, మినలాపురం పరమేశ్వర్, మురళి, చెంచు శ్రీకాంత్, ఎలికట్టె దినేష్గౌడ్, దాసారం కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దరామంచర్లలో ఆదిమానవుల వలస గుర్తులు

రెడ్డి రత్నాకర్ రెడ్డి ,చరిత్ర పరిశోధకుడు

ప్రజా గొంతుక /జనగామ





జనగామ జిల్లా జనగామ మండలం పరిధిలోని పెద్దరామంచర్ల గ్రామంలో కల్లాల బండపై ఆదిమానవుల వలసకు సంబంధించిన చారిత్రక ఆధారాలు వెలుగులోకి వచ్చాయి చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి పెద్దరామం చర్ల గ్రామాన్ని సందర్శించారు ఈ క్రమంలో పెద్ద రామంచర్ల గ్రామం నుండి పోచన్నపేట గ్రామానికి వెళ్లే తవ్వులో కల్లాల బండపై 50కి పైగా ప్రాథమిక స్థాయిలో ఉన్న గ్రూవ్స్ (పొడవైన బద్దులు)ఉన్నాయి. ఇవన్నీ కూడా బిసిఎ 2000 నుండి 4000 మధ్య కాలంలో కొత్త రాతియుగం నాటి ఆదిమానవులకు చెందిన చారిత్రక ఆధారాలుగా భావిస్తున్నారు. వేట , పశు పోషణ ,పశువుల వలసతో కూడిన ఆది మానవులు నూతన ఆవాస స్థలాలను గుర్తించే క్రమంలో ఈ ఊరి మీదుగా సాగిపోయి ఉంటారని చరిత్ర పరిశోధకుడు భావిస్తున్నారు. కొంతకాలం ఇక్కడే జీవించినప్పటికినీ నీటి ప్రవాహం ,ఆహారానికి కావలసిన జంతువులు కొరతగా ఉండటం, లేదా ప్రమాదకర జంతువుల నుండి రక్షించుకోవడానికి ఎత్తైన గుట్ట లేకపోవడం ఇతరత్రా కారణాల వల్ల ఇక్కడి నుంచి మరో నూతన ప్రాంతానికి తరలి వెళ్ళి ఉంటారు .అందుకే కల్లాల బండపై రాతి పనిముట్లను తయారు చేసుకున్న చోట గ్రూవ్స్ ( బద్దులు)లోతు తక్కువగా ఒక గీత మాదిరిగా ఉన్నాయి. లోతు ఎక్కువగా లేకపోవడం వలన వీటిని గుర్తించడం కూడా కష్టంగా ఉంది.వాతావరణం, వర్షపు నీటి తాకిడి, ప్రవాహాల కారణంగా రాతి ఉపరితలం అరిగి పోవడం(శైథిల్యం )వల్ల అనేక సంఖ్యలో గ్రూవ్స్ కనుమరుగయ్యాయి.కేవలం 10లోపు గ్రూవ్స్ మాత్రమే కొంత లోతుగా గుర్తించడానికి వీలుగా ఉన్నాయి. ఇలాంటి గ్రూవ్స్ అరుదుగా కనిపిస్తాయి.సమీపంలో రామాలయం వెనుక స్థూపాకార మట్టి గడ్డపై బరువైన రాయి ఉంది. ఇది చూడటానికి పుట్టగొడుగు వలె ఉంది. భౌగోళిక మార్పుల వల్ల ఇలాంటి నిర్మాణాలు ఏర్పడతాయి .



# కొమ్మూరిని కలిసిన బాలకిషన్ గౌడ్

**ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం**

కాంగ్రెస్ పార్టీ జనగాం నియోజకవర్గ ఇన్చార్జి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ని హైదరాబాదులో తన నివాసంలో దసరా శుభాకాంక్షలు తెలిపి ,జమ్మి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలోని బచ్చన్నపేట సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్, బచ్చన్నపేట టౌన్ అధ్యక్షుడు మహాత్మ చారి, చెరుకూరి శ్రీనివాస్ ,పెద్ద చిట్టి మోహన్ రెడ్డి ,యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు కంటెం కరుణాకర్ పాల్గొనడం జరిగింది

# గుర్రంపోడు వైన్స్ లో చోరీ

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు**

మండల కేంద్రంలోని ఆదిత్య వైన్స్ శనివారం రాత్రి గుర్తు తెలియని అగాంతకుడు ప్రవేశించి పది లక్షల 84 వేల రూపాయల చోరికి పాల్పడ్డాడు. ఎస్సై వేమిరెడ్డి నారాయణరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దసరా పండుగ రెండు రోజుల కలెక్షన్ డబ్బులను బ్యాంకు సెలవులు కావడంతో వైన్స్లో ఉంచి వెళ్లిన సిబ్బంది ఉదయం లెక్కలు చూసేందుకు వైన్స్ స్థలాలు తీసి చూడగా పైన కప్పు రేకులకు రంధ్రం పడి ఉంది నగదు కూడా మాయం కావడంతో చోరి జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని సీసీ కెమెరాలను పరిశీలించారు గుర్తు తెలియని అగంతకుడు ముఖానికి దస్తి చుట్టుకుని పైన రేకుకు రంధ్రం చేసి లోపల ఫ్రిడ్జ్ పై నుంచి కిందికి ప్రవేశించి టేబుల్ డ్రాయర్లో ఉంచిన డబ్బులు తీసుకొని వెళ్ళిన దృశ్యాలు కనిపించాయి క్లూస్ టీం రప్పించి అగంతకుని వేలిముద్రలను సేకరించారు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ పరిసర స్టేషన్ల ఎస్సైలు సంఘటన స్థలాన్ని పరిశీలించారు గతంలో పలుచోట్ల వైన్స్లోపడ్డ పాత నేరస్తులను సీసీ కెమెరాలు లోని అగంతకుని ఆనవాళ్లను బట్టి నిందితుని గుర్తించేందుకు విచారణ జరుపుకున్నారు వైన్స్ నిర్వాహకులు కొనుగోటి నరసింహారావు పోలేని రాంబాబుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు